విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26



# ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, ప్రభాతవార్త**

ఈస్టర్ పర్వదినం సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ క్రిస్ట్ ఫస్ట్ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ క్రీస్తు సమాధి నుంచి మృత్యుంజయుడై ,తిరిగి సజీవుడిగా లేచిన రోజు అని, ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు. కార్యక్రమంలో హాజరైన క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఈస్టర్ సండే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్ గారి దంపతులను సన్మానించారు .కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## విస్టా యాప్ ద్వారా స్వయంగా టిక్కెట్లు జారీ చేసిన వియంఆర్‌డిఎ కమిషనర్

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



వియంఆర్‌డిఎ ఆధ్వర్యంలోని నిర్వహిస్తున్న పార్కులు, మ్యూజియంలు, పర్యాటక ప్రాంతాలలో పర్యాటకుల సౌలభ్యం మేరకు టికెట్ బుకింగ్ ప్రక్రియ కొరకు ఇటీవల ప్రవేశపెట్టిన విస్తా యాప్ (వియంఆర్‌డిఎ ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ టికెటింగ్ అప్లికేషన్) వినియోగం గురించి ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించేందుకు వియంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ వి తేజ్ భరత్ ఆదివారం స్వయంగా కైలాసగిరి టికెట్ కౌంటర్ వద్ద జు॥శీగిరి యాప్‌ను ఉపయోగించి జారీ చేసిన టికెట్లను పర్యాటకులకు పంపిణీ చేశారు. యాప్ వినియోగం ద్వారా పర్యాటకులకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా (హాసిల్‌ఫ్రీగా) సేవలు అందుతాయని తెలిపారు. ప్రజలకు మరియు పర్యాటకులకు సులభమైన, వేగవంతమైన మరియు హాసిల్‌ఫ్రీ సేవలు అందించేందుకు రూపొందించిన ఈ యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసి వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా యాప్‌పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సంబంధిత అధికారులకు విస్తా యాప్ గురించి విస్తృత ప్రచారం కల్పించేలా మరియు అన్ని వర్గాల ప్రజలకు/పర్యాటకులకు యాప్ యొక్క ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేటి నుండి ఏయూలో మెగా కల్చరల్ ఫెస్ట్

**ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**




ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది మహోత్సవంలో భాగంగా సోమవారం నుంచి 8వతేదీ వరకు మూడు రోజుల పాటు మెగా కల్చరల్ ఫెస్ట్ 2026 నిర్వహిస్తున్నారు. కార్యక్రమం ఏర్పాటును మెగా కల్చరల్ ఫెస్ట్ చైర్మన్ ఆచార్య ఎన్.విజయమోహన్ ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 6వ తేదీన మెదటి రోజు కార్యక్రమాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారు. రెండవ రోజు కార్యక్రమాలకు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మూడవ రోజు కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు అని చెప్పారు శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించే విధంగా మూడు రోజులపాటు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో కల్చరల్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. నగరవాసులంతా ఈ కార్యక్రమాలను ప్రత్యక్షంగా తిలకించి తమ విద్యార్థులను అభినందించాలని కోరారు. సైక్లింగ్ తో కార్యక్రమాలు ప్రారంభం.... సోమవారం ఉదయం 7 గంటలకు ఏయూ కన్వెన్షన్ కేంద్రం నుంచి రుషికొండ వరకు సైక్లింగ్‌తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. మెక్కలు నాటే కార్యక్రమం, సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాన వేదికపై లైవ్ బ్యాండ్, సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు నిర్వహిస్తారు. తప్పెటగుళ్ల ప్రదర్శన, యోగా విద్యార్థుల ప్రదర్శన, ఏయూ యునైటెడ్ విద్యార్థుల బృందం ప్రదర్శనలు, ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల నృత్య ప్రదర్శన, మ్యూజికల్ నైట్ జరుపుతారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోం మినిస్టర్ వంగలపూడి అనిత హాజరవుతున్నట్లు తెలిపారు పవన్ కళ్యాణ్. రెండవ రోజయిన 7వ తేదీన ఇంజనీరింగ్ కళాశాలలో రంగోలి పోటీ, సలాడ్ డెకరేషన్, ఎథినిక్ డే ఫోటో బూత్ కాంటెస్ట్, సాయంత్రం ప్రధాన వేదికపై విద్యార్థుల సాంసస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ గాయని వాగ్దేవి సంగీత విభావరి, విదేశీ విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపి ఎం.శ్రీభరత్ పాల్గొంటారు.చివరి రోజున 8వ తేదీన ఉదయం 7 గంటలకు ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి వాకథాన్ కార్యక్రమం నిర్వహిస్తారు. సాయత్రం వేదికపై లైవ్ బ్యాండ్‌ల ప్రదర్శన, ఏయూ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, థింసా నృత్యం, కోలాటం ప్రదర్శన, పులివేషం,ఏయూ యునైటెడ్ క్లబ్, ఏయూ విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు జరుగుతాయి. విజేతలకు బహుమతులను ముఖ్య అతిథి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ అందిస్తారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్.ఎం యుగంధర్, కన్వీనర్ ఆచార్య సిహెచ్ ఆశ ఇమ్మానియేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన క్రికెట్ తగాదా

*- ఆరిలోవలో యువకుడు దారుణ హత్య*

*- కత్తితో కిరాతంకంగా హత్య చేసి పోలీసులకు లొంగిపోయిన నిందితుడు*

**ఆరిలోవ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు కత్తితో కిరాతకంగా దాడి చేసి ఒక యువకుడుని హత్య చేసిన సంఘటన ఆదివారం పెదగదిలి జంక్షన్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... స్థానిక 12వ వార్డు పెద గదిలి ప్రాంతానికి చెందిన డోలా అజిత్ (23) అలియాస్ పెద్ద అనే యువకుడు నగరంలో ఓ ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో తన స్నేహితులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుకునేందుకు క్రికెట్ గ్రౌండ్కి వెళ్ళాడు. క్రికెట్ గ్రౌండ్లో ఇరు జట్లు మధ్య చోటు చేసుకున్న చిన్న పాటి తగాదా హత్యకు దారితీసింది. సింహగిరి కాలనీ కి చెందిన కిషోర్ అనే యువకుడు గ్రౌండ్లో జరిగిన ఘర్షణ అనంతరం సాయంత్రం 6:30 గంటల సమయంలో తనతో పాటు ముగ్గురు వ్యక్తులతో పెదగదలి జంక్షన్ వద్దకు వచ్చి అజిత్ ను పిలిపించి కత్తితో దాడి చేసి చాతిలో పొడవడంతో అజిత్ అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. ఈ ఘర్షణలో అడ్డుకున్న బుడుమూరి చిరంజీవికి స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడు కిషోర్ తో పాటు వచ్చిన నాగు అనే వ్యక్తికి భుజానికి గాయమైనట్లు సమాచారం. కుప్పకూలిపోయిన అజిత్ ను స్థానికులు సహాయంతో అపోలో హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే అజిత్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. నిందితుడు కిషోర్ పోలీస్ అదుపులో ఉన్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.1,278 కోట్లతో మధురవాడకు తాగునీరు.. డ్రైనేజీ

*- టీడీపీ యువనేత గంటా రవితేజ*

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతానికి రూ. 1,278 కోట్లతో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టులు ఖరారయ్యాయి. తాగునీరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి కాగా.. యూజీడీ ప్రాజెక్టు టెండర్ స్టేజ్ లో ఉంది.రూ. 553 కోట్లతో ప్రతిపాదించిన సమీకృత యు.జి.డి. ప్రాజెక్టుకు పరిపాలన ఆమోదం లభించింది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ఐ.ఎఫ్.సి. రూ. 498 కోట్లు అందిస్తుండగా.. అమృత్ 2.0 కింద రూ.45.74 కోట్లు, జీవీఎంసీ రూ.9.36 కోట్లు సమకూరుస్తాయి. డ్రైనేజీల అనుసంధానం, పంపింగ్ స్టేషన్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఈ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేస్తారు. దీని వల్ల కాలుష్యం తగ్గి, రెండున్నర లక్షల మంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి. మధురవాడ జోన్ లో 24 శ్రీ 7 మంచినీటి సరఫరా కోసం రూ.725 కోట్లు మంజూరైంది. ఇందులో అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ (యు.సి.ఎఫ్.) వాటా రూ. 181 కోట్లు. ఈ రెండు భారీ ప్రాజెక్టులు మధురవాడకు రావడానికి కారకులైన సీఎం చంద్రబాబు నాయుడి గారికి, మున్సిపల్ మంత్రి శ్రీ పి. నారాయణ గారికి, భీమిలి ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలుజల్ జీవన్ మెషీన్ కోసం రూ. 38.96 కోట్లుభీమిలి గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి జల్ జీవన్ మిషన్ కింద రూ. 38.96 కోట్ల నిధులు మంజూరు కావడం హర్షణీయం. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 79 తాగునీటి పనులు చేపట్టడం ద్వారా ప్రజారోగ్యం, జీవన ప్రమాణం మెరుగుపడుతుంది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజ్ఞాపన మేరకు గ్రామీణంలో రక్షిత మంచినీటి కల్పన కోసం నిధులిచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు.నూరు శాతం హెచ్.పి.వి. వాక్సినేషన్ లక్ష్యంగా ముందుకు..బాలికలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ప్రభుత్వం ప్రారంభించిన హెచ్.పి.వి. వాక్సినేషన్ లో భీమిలి నియోజకవర్గం ముందుంది. 4,208 మంది 1415 ఏళ్ల బాలికలను గుర్తించగా.. నాలుగో వంతు మందికి అంటే 1,061 మందికి వ్యాక్సినేషన్ పూర్తయ్యింది. నూరు శాతం లక్ష్యాన్ని నెరవేరేలా బాలికలు, టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులను కార్యోన్ముఖుల్ని చేయాల్సి ఉంది. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారు.

## ఘనంగా 63వ జాతీయ సముద్ర దినోత్సవం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



విశాఖపట్నం పోర్ట్ 63వ జాతీయ సముద్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రపంచ వాణిజ్యం మరియు దేశ ఆర్థిక అభివృద్ధిలో సముద్ర రంగం పోషిస్తున్న కీలక పాత్రను ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. సముద్ర యాన సిబ్బంది అందిస్తున్న అమూల్య సేవలను స్మరించుకుంటూ, భారత సముద్ర రంగంలో జీవితకాల విశిష్ట సేవలకు గాను ప్రదానం చేసే "ఎన్ఎండీ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్" ప్రాముఖ్యతను గుర్తుచేశారు. ఈ ఏడాది జాతీయ సముద్ర దినోత్సవం ను "మారిటైమ్ ఇండియా - ఎంపవరింగ్ ప్రోగ్రెస్" థీమ్‌తో నిర్వహించారు.ఈ సందర్భంగా పోర్ట్ చైర్మన్ డా. ఎం. అంగముత్తు, ।తిళీ, డిప్యూటీ చైర్‌పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి కోరటి, ।తిళీ, మరియు విభాగాధిపతులు సముద్ర సిబ్బంది చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పుష్పాంజలి ఘటించారు. పోర్ట్ మెరైన్ విభాగం "టగ్ ఫ్లోటిల్లా" ద్వారా గార్డ్ ఆఫ్ హానర్ ను సమర్పించారు.శ్రీ అరుణ్ ప్రసాద్, ।నిళీ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్ డీఐజీ శ్రీ రాజేష్ మిత్తల్ కూడా ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. మార్చ్ 5 న జాతీయ సముద్ర దినోత్సవం ను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థుల కోసం వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. మెరైన్ విభాగానికి చెందిన అధికారులు మరియు సిబ్బందికి వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా అభినందన పత్రాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, సీనియర్ అధికారులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోర్ట్ కార్యదర్శి శ్రీ ఎం. శంకర్ బాబు ఈ వివరాలను ప్రింట్ మరియు మీడియాకు వెల్లడించారు.

## అవాస్తవాలను ఖండించిన వియంఆర్‌డిఎ కమీషనర్

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



ఇటీవల విశాఖ పట్నం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ నూతనంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విస్టా యాప్‌కు సంబంధించి, కైలాసగిరి పార్కు వద్ద ప్రవేశరుసుము పెంచినట్లు కొన్ని పత్రికలు మరియు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను అవాస్తవమని వియంఆర్‌డిఎ ఖండిస్తోంది మెట్రోపాలిటన్ కమిషనర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డిజిటలీకరణ వైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో వియంఆర్‌డిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్కులు, మ్యూజియంలు మరియు పర్యాటక ప్రాంతాలలో పర్యాటకుల సౌలభ్యం మేరకు టికెట్ బుకింగ్ ప్రక్రియ కొరకు ఇటీవల సంస్థ ప్రవేశపెట్టిన విస్టా యాప్ (వియంఆర్‌డిఎఇంటిగ్రేటెడ్ స్మార్ట్ టికెటింగ్ అప్లికేషన్) వినియోగించడం ద్వారా పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా (హాసిల్‌ఫ్రీగా) సేవలు అందుతాయని, ప్రజలకు సులభమైన, వేగవంతమైన మరియు హాసిల్‌ఫ్రీ సేవలు అందించేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయుక్తమని అదేవిధంగా సుదూర ప్రాంతాలనుంచి విశాఖ పర్యటనకు వచ్చే పర్యాటకులకు / సందర్శకులకు సులభమైన, వేగవంతమైన మరియు హాసిల్‌ఫ్రీ సేవలు అందించడమే కాకుండా వారికి మ్యాప్ నావిగేషన్, నోటిఫికేషన్లు, బుకింగ్ హిస్టరీ, మరియు ఫీడ్‌బ్యాక్ వ్యవస్థలను కూడా ఈ యాప్ అందిస్తోందని, దీంతో ఇది పర్యాటక సేవల కోసం సమగ్ర డిజిటల్ ఎకోసిస్టమ్‌గా మారుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ వి తేజ్ భరత్ తెలిపారు. వారియొక్క సందర్శన షెడ్యూలింగ్ వంటి ఫీచర్ల ద్వారా పర్యాటకులు తదుపరి పర్యాటక ప్రాంత సందర్శనలను సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవచ్చని, తద్వారా సమయం మరియు శ్రమ రెండూ కూడా ఆదా అవుతాయని కనుక ఈ యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసి వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పర్యాటకులకు శీళి కోడ్ ద్వారా కూడా ప్రవేశ రుసుము చెల్లించే అవకాశం ఈ యాప్ లో ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలకు మరియు పర్యాటకులకు మరింత స్పష్టతనిస్తూ, జులీళిదీతి ఎటువంటి ప్రవేశరుసుములు పెంచలేదని, వాస్తవానికి ఈ క్రింది విధంగా ధరలను తగ్గించడం జరిగిందన్నారు.1 లో గ డ వాకర్స్ (నడక సాగించేవారు) రూ. 10/ ప్ర స్తు తం యధాతథంగా రూ. 10/ 2 లోగడ ద్విచక్ర వాహనంకు రూ. 20/ ప్రస్తుతం రూ.10/ + తల ఒక్కింటికి రూ. 10/ 3

మిగతా 8..లో

## సినీ గాయకుల రాకతో కళకళలాడిన నూకాంబిక మహోత్సవాలు..

**- స్వరాభిషేకంతో మంత్రముగ్ధులైన భక్తులు..**

**అనకాపల్లి.ఏప్రిల్5:( ప్రభాతవార్త)**



శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర మహోత్సవాలు సినీ గాయకుల రాకతో మరింత వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాలు భక్తి పరవశ్యంలో మునిగిపోయేలా చేస్తున్నాయి.ఆదివారం రాత్రి స్తానికంగా జరిగిన ప్రముఖ సినీ గాయకులు మల్లికార్జున్, గోపిక పూర్ణిమల స్వరాభిషేక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముందుగా నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని, అర్చకుల చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటాన్ని స్వీకరించారు.అనంతరం ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించిన సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది. గాయకులు ఆలపించిన భక్తి గీతాలు ప్రేక్షకులను ఉత్సాహంతో నింపాయి. కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలతో మైదానం జన సందోహంతో కళకళలాడింది. నెలరోజుల పాటు జరుగుతున్న ఈ రాష్ట్ర మహోత్సవాలు అనకాపల్లి చరిత్రలో ప్రత్యేక ముద్ర వేస్తున్నాయి. ముందుగా ఈ కార్యక్రమాన్ని గాయనే గాయకులు, శాసనసభ్యులు, ఆర్డీవో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అనంతరం సినీ గాయకులను వేదికపై ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కొత్త అమావాస్య జాతర పురస్కారాలలో భాగంగా యోగా విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన గవరపాలెం నివాసి కొణతాల విజయ్‌ను, కొండ్రం గ్రామం నుంచి మిలటరీ స్కూల్ బెంగళూరుకు సెలెక్ట్ అయిన మల్ల ధనుంజయ్, తుమ్మపాల నుంచి నవోదయ ప్రైవేట్ స్కూల్ ప్రవేశ పరీక్షలలో సెలెక్ట్ అయిన హేమచంద్రను ఉగాది పురస్కారాలు ప్రముఖ గాయని గాయకులు ఆర్టీవో షేక్ అయిషా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదగా అందజేశారు.. సాయంత్రం నిర్వహించిన శ్రీ సాయి కళా నృత్య క్షేత్రం బృందం చే నిర్వహించిన సంస్కృత కార్యక్రమాల కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు..

# జిల్లా ప్రగతికి భాగస్వామినై అల్లూరి జిల్లాను ముందుకు నడిపిస్తా

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త**

**- జిల్లా అభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తా: అల్లూరి నూతన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి**

**- బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి**



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిలా కలెక్టర్ గా టి.నిశాంతి ఆదివారం తన చాంబర్లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జాయింట్ కలెక్టర్ తో కలెక్టర్ నిశాంతి విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ గా అధికారికంగా తన చాబర్లో టి.నిశాంతి: బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గా ఛార్జ్ తీసుకున్న వెంటనే జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాలలో సెల్ టవర్స్ లేని, సిగ్నల్స్ అందుబాటులో లేని ప్రాంతాలకు వెంటనే సెల్ టవర్ సదుపాయం కల్పించాలని, సెల్ టవర్లకు సంబంధించిన పనులకు ఆమోదం తెలిపే ఫైల్ పై కలెక్టర్ మొదటి సంతకాన్ని పెట్టారు.బాధ్యతలు స్వీకరించిన నూతన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి మీడియాతో మాట్లాడుతూ 2017 ఐఏఎస్ బ్యాచ్ చెందిన తాను తమిళనాడు రాష్ట్రం నుండి ఆంధ్రాకు కేటాయించారన్నారు.ప్రకాశం జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గా అనంతపురం జాయింట్ కలెక్టర్ గా సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహించాలని అనంతరం కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రభుత్వం తనకు పదోన్నతి కల్పిస్తూ అల్లూరి జిల్లా కలెక్టర్ గా నియమించినందుకు కలెక్టర్ నిశాంతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా అభివృద్ధికి అన్నిశాఖల అధికారుల సమన్వయంతో బాధ్యతగా పనిచేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అందరి సహకారంతో అమలు జరిగేలా కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు.జిల్లాలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్,వివిధ ఇంజినీరింగ్ శాఖల అధికారుల సమన్వయంతో సహకారంతో గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానన్నారు.జిల్లా అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కి బాధ్యతగా తీసుకొని ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా అమలు జరిగేలా మారుమూల గిరిజన ప్రాంతాలకు పథకాలు అందేలా తాను ప్రత్యేక దృష్టి పెడతానని కలెక్టర్ తెలిపారు.అన్నిశాఖల అధికారులు,సిబ్బంది సహకారంతో జిల్లా అభివృద్ధి నీ ముందుకు తీసుకు వెళతానన్నారు. జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన ఏఎస్. దినేశ్‌కుమార్ కి ఇటీవల బదిలీ పై ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా

మిగతా 8..లో

6skl13:6skl13.qxd 05-04-2026 22:33 Page 1



## పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు



పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : నాలుగు నుండి ఆరు కోతలలో పశుగ్రాసాన్ని అందించే సి.ఎస్. హెచ్ 24 ఎంఎఫ్ వెరైటీకి చెందిన జొన్న జాతి పశుగ్రాస విత్తనాలు పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై అందించను న్నట్లు కొరసవాడ పశువైద్య చికిత్సాలయం పశువైద్యాధికారి పారసెల్లి అనిల్ తెలియజేశారు. 5 కేజీల విత్తనాల ధర 460 రూపాయలు కాగా పాడి రైతులకు 115 రూపాయలకే అందించనున్నట్లు తెలిపారు. ఎకరానికి 10 కేజీల విత్తనాలు సరిపోతాయని, మొదటి కోత 60 రోజులకు, తదుపరి కోతలు ప్రతి 30 రోజులకు తీసుకోవచ్చని తెలియజేశారు. పాతపట్నం మండలం పరిధిలో గల అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధికి చిరునామా లక్ష్మణరావు : విప్



కవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : అభివృద్ధికి చిరునామా పూడి లక్ష్మణరావు అంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం కవిటి మేజర్ పంచాయతీ ఆవరణలో కొత్తగా నిర్మించిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే అశోక్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన సర్పంచ్ పూడి లక్ష్మణరావు, వార్డు మెంబర్ల వీడ్కోల సభలో పాల్గొని వారందరినీ ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కవిటి మేజర్ పంచాయతీ తరపున సర్పంచ్ పూడి లక్ష్మణరావు వార్డు మెంబర్లు ఘనంగా పౌర సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు ఈవోలు వీరభద్ర స్వామి, రవిలతోపాటు ఉషోదయ గౌరవాధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, ఆరంగి కృష్ణారావు ఆరంగి త్రివిక్రమ్, పొల్లాయి లక్ష్మణమూర్తి, బెందాలం రంగారావు, పొల్లాయి దేవరాజు, పొల్లాయి సింహాచలం, బెందాళం తిరుమలరావు, ఎర్ర ఢిల్లీరావు, ఉప సర్పంచ్ దుర్యోధన, మొగిలిపురి కృష్ణారావు, వజ్జా రంగారావు, ప్రగడ మణిబాబు, దీపక్ బెహరా, జెన్నీ లోక నాథం, కమలాలోచన బెహరా, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహన్‌రావు, ఉషోదయ మాజీ అధ్యక్షులు తమరాల జయరాం, ప్రగడ మణిబాబులతో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు అభిమానులు మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీఎంఆర్ఐటీలో హాకథాన్ సందడి



రాజాం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : రాజాం జీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వితిగి సహకా రంతో నిర్వహించిన రెండు రోజుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హాకథాన్ ఘనంగా ముగిసింది. ఏప్రిల్ 3,4 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో 290 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఐటి నిపుణుల మార్గదర్శకత్వంలో జనరేటివ్ ఏఐపై శిక్షణతో పాటు 18 గంటల నిరంతర ప్రాజెక్ట్ బిల్డింగ్ స్ప్రింట్ నిర్వహించగా, విద్యార్థులు రాత్రంతా శ్రమించి వ్యాపారం, ప్లేస్‌మెంట్, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాలకు సంబంధించిన వినూత్న ఆధారిత పరిష్కారాలను రూపొందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు జట్లకు మొత్తం 2 లక్షల నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి మైక్రోసాఫ్ట్ ఏఐ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రవితేజ గుండేటి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించగా, గూగుల్‌లో మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సౌమ్య కూడా అతిథిగా పాల్గొన్నారు. ఈ హాకథాన్‌కు స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ డీన్ డా. అట్టాడ వెంకటరమణ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎన్ఐటి తరపున సురేందర్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. జీఎంఆర్ఐటీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా. జి.గిరీశ్, రిజిస్ట్రార్ డా. ఎం.వి.నాగేశ్వరరావు, ఇతర డీన్లు మరియు విభాగాధిపతులు విజేతలను అభినందించారు.

## ప్రశాంతంగా ఎస్ఓఈ, సీఓఈ ప్రవేశ పరీక్ష



సీతంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ప్రతిభా పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సీతంపేట. బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షలో ప్రతిభా కళాశాలలు మల్లి పిటిజ జోగంపేట, బాలురు, మారికవలస బాలికలు, విశాఖ జిల్లా విస్సన్నపేట బాలికలు, ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే పాఠశాలలో కళాశాలలు సంబంధించి ఎంట్రన్స్ పరీక్ష సీతం పేటలో నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ, గ్రూపులలో ప్రవేశానికి 343 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా 298 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 8వ తరగ తిలో ప్రవేశానికి 113 మంది విద్యార్థులకు 92 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి రాష్ట్ర పరిశీలకులుగా ఎం.మధుసూదన వర్మ. చీఫ్ సూపరింటెండెంట్‌గా డి.అరుణ్ జ్యోతి. పరిశీలకులుగా టీ.శ్రీనివాసరావు. ఆర్.వాసుదేవరావు వ్యవహరించారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే..




సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 2వ తేదీతో ముగియడంతో వారి స్థానంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిం చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుడ్కర్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. సంతబొమ్మాళి మండలంలో 34 పంచాయితీలకు ప్రత్యేక అధికారులు నియమించడం జరిగింది. తోటాడ, కాపుగో దాయవలసకు ఎం.విశ్వనాథ గంగాధర్ (దండు గోపాలపురం పి హెచ్ సి వైద్యాధికారి), ఆకాశలక్కవరం, కోటపాడు, ఆర్‌హెచ్ పురం , ఉమీలాడలకు బి.పార్వతీశం రావు (మండల పరిషత్ కార్యాలయ ఎఓ), బోరుభద్ర,లక్కివలస, మేఘవరంకు గౌతమ్ (కొల్లిపాడు పశు వైద్యాధికారి), మలగాం,చెట్లతాండ్ర, దండుగోపాలపురం, కొల్లిపాడుకు జె.హరిబాబు (డిప్యూటీ తహసీల్దార్), మరు వాడ, భావనపాడు, కె.లింగూడు, యామలపేటకు ఆర్.మహేష్ (ఆర్డబ్ల్యూఎస్, ఏఈ), నరసాపురం, గోవిందపురం, సంతబొమ్మాళి, వడ్డివాడకు పి.జయంత్ ప్రసాద్ (ఎంపీడీవో), కస్పా నౌపడ, మూలపేట, వడ్డితాండ్రకు ఆర్.రాజ్ కిరణ్ (మండల పశువైద్యాధికారి), ఆరికవలస, జగన్నాధపురం, ఎస్ బి కొత్తూరుకు ఆర్.అప్పారావు (మండల వ్యవసాయాధికారి), చిన్నతుంగాం, కాకరపల్లి, మర్రిపాడుకు డి.హేమసుందర్‌రావు (తహసిల్దార్), హెచ్.ఎన్.పేట, ఇజ్జువరం, పాలతలగాం, తాళ్లవలసకు సిహెచ్ లక్ష్మణరావు (డిప్యూటీ ఎంపీడీవో)లను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

## చంద్రమ్మ సేవలు ఎనలేనివి



కంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : కేసరపడ సర్పంచ్ కప్పల చంద్రమ్మ ఐదేళ్ల పదవీకాలంలో గ్రామం కోసం చేసే అభివృద్ధి, సేవలు ఎనలే నివని వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కప్పల యుగంధర్ మెంద ప్రకాష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కోత ఇందిర, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీలో సేవలు అందించి ఐదేళ్ల పదవి కాలం ముగియడంతో గ్రామ పెద్దలు వారిని దుశ్శాలువతో సత్కరించి సన్మానం చేశారు. పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కోత సతీష్, కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదరావు, మాజీ సర్పంచ్‌లు కుప్పిలి కామేశ్వరరావు, చాట్ల అప్పలస్వామి, కోత చినబాబు, దుంప రాజేష్, అప్పిని సీతారాం, అప్పిని రవి, కూరాకుల సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధిపై దాడి కేసులో ముగ్గురిపై కేసు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : స్థానిక వెంకట సిద్ధ భైరవి గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ సిలిండర్ విషయమై ఈ నెల 3న ప్రతినిధి వజ్రపు వెంకటేష్‌పై దాడి జరిగిన విషయం విదితమే. ఈ కేసులో మన్యాల విగ్నేష్, అతని ఇద్దరు కుమారులు కలిసి గ్యాస్ ఏజెన్సీ యజమాని వజ్రపు వెంకటేశ్వరరావుతో గొడవ పడి చేతులతో కొట్టినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జ్ ఎస్ఐ అర్.జనార్దన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆమదాలవలసలో మట్టి డాన్లు... పట్టించుకోని అధికారులు




ఆమదాలవలస, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): ఆముదాలవలస పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద పరిసర ప్రాంతాలలో ఉన్న కొండలను, డి పట్టా భూములలో ఉన్న మట్టిని రాత్రనక, పగలనకా తరలించకపోతున్న అడిగే నాథుడే లేడు. శ్రీకాకుళం రూరల్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఒక మట్టి డాన్, ఆమదాలవలస 22వ వార్డుకు చెందిన వైకాపా నాయకుడు సహకారంతో ఇక్కడ మట్టి శ్రీకాకుళం రూరల్ మండలాలకు తరలించకపోతున్న అడిగే నాథుడే లేడని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ డీ పట్టా భూముల నుండి గత నెల రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా లారీలలో మట్టిని దొంగతనముగా తీసుకుపోతున్న కనీసం రెవెన్యూ, మైన్స్ యంత్రాంగం కన్నెత్తి చూడటం లేదని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో 1వ వార్డులో కొంత, ఆక్కులుపేట రెవిన్యూలో ఉన్న చెరువులలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలించకపోతున్నారు. గత ఏడాది కూడా ఈ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మట్టిని తరలించకపోయి ఆ పరిసర ప్రాంతాలలో ఉన్న పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మట్టి వేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మట్టి డాన్లు పగలు ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు ఉన్నాయో తెలుసుకుని స్థానికులు సహాయంతో ఆ మట్టిని లారీలతో ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. డీ పట్టా భూములు అంటూ అనుమతులు తీసుకోకుండానే తవ్వేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అంటూ వ్యాహవిరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది. నిరంతరం జెసిబి లతో లారీల్లో ఎటువంటి అనుమతులు లేకుండా కొండలను, చెరువులను, తరలించకపోవడం పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. జెసిబి లతో పెద్దపెద్ద గొయ్యలు తవ్వి చెరువులు తలపించే విధంగా మట్టిని తరలించడంతో వర్షాకాలంలో ఆ గొయ్యిలలో పడి ఆవులు, గేదలు, మేకలు మృతి చెందే ప్రమాదం ఉందని పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున గ్రావెల్ దందా సాగుతున్న అధికారులు మాత్రం ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ అక్రమంగా గ్రావెల్, మట్టి తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం ఎమ్మెల్యే మాటలు బేఖాతలు చేస్తూ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయంగా మారింది. మరి రెవెన్యూ అధికారులు ఎవరి ఒత్తిడితో చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదో వారికి తెలియాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరుగుతున్న గ్రావెల్, మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని పలువురు మేధావి వర్గ వారు కోరుచున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో రాంబాబు వివరణ కోరగా మైన్స్ అధికారులకు తెలియపరిచి, రెవిన్యూ సిబ్బందిని పంపించి చర్యలు చేపడతామని అన్నారు.

## శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మండలం కస్తూరిపాడు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా బాలబాలికల స్వీయ రక్షణపై దృష్టి సారిస్తూ వారికి భద్రతా చిట్కాలు అందించింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్ నెంబర్ల గురించి వివరించారు. నేషనల్ హైవే హెల్ప్ నెంబర్ 1033 పోలీస్ అత్యవసర నెంబర్ 112, మహిళల సహాయం కోసం 181, మహిళల రక్షణ కోసం 1091, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930, యాంటీ డ్రగ్స్ హెల్ప్‌లైన్ 1972, పిల్లల రక్షణ కోసం 1098 వంటి కీలక నెంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతపై కూడా ప్రత్యే కంగా చర్చించారు. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి, మైనర్లు వాహనాలు నడపడం నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనంనడపడం ఎంత ప్రమాదకరమో విద్యార్థులకు వివరించారు. వేధింపులు, గృహహింస, పోక్సో కేసులపై కూడా అవగాహన కల్పిస్తూ, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి హెడ్‌కానిస్టేబుల్ ఎం.గిరిధర్, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్స్ కె.చామంతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ గురుబెల్లి గోవిందరావు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై స్పష్టమైన అవగాహన పెంచడంతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడింది.

## గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు



ఇచ్ఛాపురం, ఏప్రిల్5 ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణా కేసులో ఈ సారి ఇచ్ఛాపురంనకు చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ కావడం గమనార్హం. సిఐ ఎం.చిన్నంనాయుడు చెప్పిన వివరాలు మేరకు కేదారిపురంనకు చెందిన భుక్త బలరాం, బింగి కుమార్ గంజాయికి అలవాటు పడి తాము పనిచేస్తున్న అచ్యుతాపురంలో గంజాయిని అమ్మేం దుకు బరంపురంలో నీలంచాల అనే గంజాయి వ్యాపారి వద్ద కిలో గంజాయి మూడు వేల రూపాయలకు కొని తరలిస్తుండగా ఎం.తోటూరు జంక్షన్ వద్ద రూరల్ ఎస్ఐ అర్.జనార్ధనరావు అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు.

## మండపల్లి మాజీ సర్పంచ్ దంపతులకు సన్మానం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాత వార్త: మండపల్లి మాజీ సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్యరెడ్డి దంపతులకు గ్రామంలో గల ఆంధ్రా బాపిస్టు చర్చిలో ఘనంగా సన్మానించారు. ఫాస్టర్ ప్రకాశరావు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్, భాస్కర్, వెంకటస్వామి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన తనయుడు


### పలాస మండలం

### లోహరిబందలో విషాదఘటన



ప్రభాతవార్త, మందస / పలాస : మందస మండలం లోహర బందలో తనయుడు తండ్రిని హత మార్చిన ఘటనతో ఒక్క సారిగా ఊరంతా ఉలిక్కిప డింది తాళ్ళ ఏకాంబర రావు (32) మద్యానికి బానిసై పనిపాటు లేకుండా తిరుగుతున్నాడని తండ్రి మందలించడంతో తండ్రి తాళ్ల లక్ష్మినారాయణ (60) ను హతమార్చ డంతో.. హత్య చేసిన కుమారుడుని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు మందస చేస్తున్నారు.

శ్రీకాకుళం వార్త



## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : స్థానిక ఎన్టీఆర్ భవనం, టిడిపి కార్యాల యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు టీడీపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి ఏఎంసీ అద్యక్షుడు బగాది శేషు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్ర సాద్ మాట్లాడుతూ దేశ రక్షణ, వ్యవసా యం, కార్మిక సంక్షేమం వంటి అనేక రంగా ల్లో పెద్ద ఎత్తున సేవలు అందించిన మహా నేత జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు కోసం పోరాటం చేసిన ధార్మికుడని, బాబు జగ్జీవన్‌రామ్, కూటమి ప్రభుత్వం కూడా దళితుల సాధికార కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. ఆయన అశయాలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతకి తన జీవితాన్నే అంకితం చేసిన మహానేత అని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యాక్షుడు గొండు లక్ష్మణరావు, దేశం నేతలు మామిడి రాము, మట్ట పురుషోత్తం, మెండ దమయంతి, తదితరులు పాల్గొన్నారు.

## తోటలు దగ్ధం... ఆకతాయిల పనే అంటున్న స్థానికులు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో స్థానిక వంశధార విద్యసంస్థల పక్కన ఉన్న సుమారు 6 ఎకరాల జీడి, మామిడి, టేకు తోటలు ఆదివారం దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పలువురు ఆకతాయిలు ఈ తోటలకు వచ్చి ప్రతి రోజులు పేకాట, మద్యం సేవించటం జర ఎగుతుందని, అందులో భాగంగా ఈ రోజు కూడా మధ్యం సేవించి సిగరెట్లు తాగి పడేసి వెళ్ళిపోతుంటారని తరువాత తోటలో ఉన్న ఆకులకు అంటుకొని మంటలు వ్యాప్తి చెందాయని తోటలు కాలుతూ పాఠశాల సమీపంలోకి వచ్చే సరికి పాఠశాల సిబ్బంది చూసి పాఠశాలలో ఉన్న మోటార్ సహాయంతో అగ్నిమంటలను ఆపి ఆదుపులోకి తీసుకువచ్చారు. పాఠశాల యజమాని చింతాడ అనురుద్రుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఆగ్నిమాపక ఎస్సై పిఆర్.రెడ్డి తన సిబ్బందితో వచ్చే సరికి మంటలు ఆదుపులోకి రావడంతో తోటలను పరిశీలించారు. కాగా సంఘటన స్థలానికి స్థానిక వీఆర్వో రంగస్వామి చేరుకొని దగ్ధమైన తోటలను పరిశీలించారు. కోటబొమ్మాళికి చెందిన చింతాడ అనురుద్రుడు, టి.కృష్ణారావు, బోయిన సాయి, మణిపాత్రుని భాను, బాబులు, రవి, భాగవాన్లుకు చెందిన సుమారు 6 ఎకరాల తోటలు దగ్ధమయ్యాయని అయితే అస్తినష్టం ఇప్పుడే అంచన వేయలేమని ఆయన తెలిపారు.

## పాప్‌కార్న్ మొక్కజొన్నతో రైతులకు అధిక లాభం



పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : సంప్రదాయ పంటల కంటే భిన్నంగా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపితే మంచి లాభాలు పొందవచ్చని పాతపట్నం మండలం తీమర గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బెండి రామారావు నిరూపించారు. గౌర్మే పాప్‌కార్నికా లిమిటెడ్ (ఏలూరు) సహకారంతో ఆయన మూడు ఎకరాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేసిన పాప్‌కార్న్ మొక్కజొన్న ఆశాజనకమైన దిగుబడిని అందిస్తోందని తెలిపారు. సాధారణ మొక్కజొన్న పంటకు 125130 రోజులు పడితే, ఈ పాప్‌కార్న్ రకం కేవలం 105110 రోజుల్లోనే పూర్తవుతుందన్నారు. గింజలను నూర్పిడి చేసి ఎండబెట్టే అవసరం లేకుండా 30 తేమ ఉండగానే కంపెనీ నేరుగా కండెలతో సహా కొనుగోలు చేస్తుందని, దీనివల్ల ఎకరాకు సుమారు 4 వేలు నుండి 5 వేలు వరకు ఖర్చు మిగులుతుందని, మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా క్వింటాలుకు 2,200 రూపాయలు చొప్పున కంపెనీ ముందుగానే ఒప్పందం చేసుకుందని, కంపెనీ ప్రతినిధులే పొలం వద్దకు వచ్చి సొంత ఖర్చులతో పంటను లారీలలో తీసుకెళ్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొర్ను సింహాచలం మాట్లాడుతూ పాప్‌కార్న్ సాగులో నీటి మరియు ఎరువుల యాజమాన్యంపై శ్రద్ధ వహిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా జీరో టిల్లేజ్ (కనీస దుక్కి) పద్ధతిలో విత్తుకోవడం వల్ల సాగు ఖర్చు మరింత తగ్గుతుందని సూచించారు. గౌర్మే పాప్‌కార్నికా జనరల్ మేనేజర్ బి.విశ్వనాథం ఈ సాగు విశేషాలను వివరిస్తూ జిల్లావ్యాప్తంగా ఈ రబీ సీజన్‌లో సుమారు 2 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారని, కంపెనీ ద్వారా విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా, ఎరువులు మరియు పురుగు మందులను అరువు పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. పంటకాలంలో మొదటి 50 రోజులు అత్యంత కీలకమని, ప్రతి వారం క్షేత్రస్థాయిలో నిపుణులు తనిఖీ చేసి రైతులకు సలహాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. నవంబర్,డిసెంబర్ నెలల్లో విత్తే ఈ పంట ద్వారా ఎకరాకు 35 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చని అంచనా వేస్తున్నామని, తక్కువ పెట్టుబడితో ఖచ్చితమైన లాభం పొందాలనుకునే రైతులకు పాప్‌కార్న్ సాగు ఒక చక్కని ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని ఆయన వివరించారు.

## మహానేత బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మహా నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కోర్టు కూడలి వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చూపిన దారి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేతల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆశయాలను యువతకు చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## పిడుగుపడి ఇద్దరు చనిపోవడం బాధాకరం : అచ్చెన్న

### బాధిత కుటుంబానికి రూ. నాలుగు లక్షలు చొప్పున పరిహారం ప్రకటన



కోటబొమ్మాళి, మందస, ఏప్రిల్ 5 : పలాస నియోజకవర్గం మందస మండలం పెద్దకేసుపురంలో పిడుగు పడిన విషాద ఘటనలో ఇద్దరు మృతి చెందడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన గాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రి అధికా రులతో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే స్థానిక శాసన సభ్యురాలు గౌతు శిరీషతో ఫోన్‌లో మాట్లాడి, పరిస్థితులను సమీక్షించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందించా ల్సిందిగా అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పిడుగులు, ఉరుములు వంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు బాధితుల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు.

